10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్


సోమవారం | 17 ఫిబ్రవరి 2025 | పేజీలు 8




2021 సెప్టెంబర్ 2న పార్కు కబ్జాను కూల్చివేసిన జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్.. ఫైల్‌ఫోటో..



టాస్క్ ఫోర్స్ కూల్చివేసిన పార్కు కబ్జాను గాజులరామారం సర్కిల్-26 అధికారుల సౌజన్యంతో ఇలా.. ప్రస్తుత..



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
Office of the Dy. Commissioner,
Circle No.26, Kukatpally Zone,
Gajularamaram, Hyd.

Speaking Order issued under TS-bPASS Act 2020 & GHMC Act 1955

No.5066/UC/TPS/C-26/KPZ/GHMC/2024 Dt.27.04.2024

Sub: GHMC – T.P.Section – Circle No.26 – Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram – Speaking order issued under TS-bPASS Act 2020/ GHMC Act 1955– Regarding.

Ref: 1.This office permit No.NIL
2.This Office registered under UCIMS vide UC No.5066.
3.This office Show cause Notice No.5066/UC/TPS/C26/KPZ/GHMC/2024 dt: 18.04.2024.
4.Your Reply: Nil.

******

Whereas, it is to inform that you have made the following Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram, which is contrary to the provisions of TS-Bpass& GHMC Act and Bye- Laws made there under as given below.

Details of the deviations / unauthorized constructions:

1. You have not obtained the building permission from GHMC.
2. You have Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor without taking prior permission from GHMC and also not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram.
3. This office is directing you to stop the unauthorized construction work and also directing you to not to proceed with any further construction activities.

Photograph of the unauthorized construction:

రంగులేసిన భవనానికి ఇచ్చిన స్పీకింగ్ ఆర్డర్ ఇదే..


మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,

పెన్ పవర్, ఫిబ్రవరి 16:

జీహెచ్ఎంసిలో కొందరు అవినీతి అధికారులు బరితెగించి వ్యవహరిస్తున్నారు.. అధికారులుగా తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనే అనే అహంకారంతో విధులు నిర్వహిస్తున్నారు..2021 సెప్టెంబర్ 2న "జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్" కూల్చివేసన పార్క్ స్థలం కబ్జాను, 2024లో సర్కిల్-26 అధికారులు అక్రమార్కులకు సహకరించి, పూర్తి చేయించడం గమనార్హం.. పార్కుస్థలం కబ్జాను నాటి (2021) కూల్చివేతలతో శిదిలావస్థలో ఉన్న సంబంధిత ప్రమాదకర కట్టడాన్ని ఎలాంటి అనుమతులు లేకుండానే పైపై మెరుగులతో పూర్తి చేశారు.. సూరారం సిద్దివినాయక నగర్‌లో ప్రజలను ప్రమాదంలో పెట్టే విధంగా, స్పీకింగ్ ఆర్డర్‌లు ఇచ్చిన అక్రమ నిర్మాణానికి హద్దమీరి సహకరిస్తున్నారు.. వార్తల్లో వచ్చినా పట్టించుకోకుండా "దున్నపోతు మీద వర్షం పడిన" చందంగా వ్యవహరిస్తున్నారు.. ఉన్నతమైన విధులు వెలగ వడుతూ సర్కిల్-26 కార్యాలయాన్ని కరెప్షన్ సెంటర్‌గా మారుస్తున్నారని సర్వత్రా ఆరోపణలు లేకపోలేదు..



-2లో

# బల్దియాలో... బడా చోరులు..?

## నిబంధనలు కాలరాస్తూ..! స్పీకింగ్ నోటీసులతో వసూళ్ళు..?

- సిద్ది వినాయక నగర్‌లో అక్రమ కట్టడాల దందా..! సర్కిల్-26 జీహెచ్ఎంసి అధికారుల చేతివాటం..!
- ఎల్ఎల్‌బి చేసిన డిప్యూటీ కమిషనర్ కనుసన్నల్లో ఉషోదయ కాలనీ పార్కు కబ్జా..!
- 2021లో కూల్చివేసిన పార్కు కబ్జాను 2024లో.. కమిషనర్ అండతో పూర్తి చేసిన కబ్జాదారులు..?
- అలంకార ప్రాయంగా "హైడ్రా" వ్యవస్థ.. జీహెచ్ఎంసి అధికారులకి కాసల పంట..
- స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చిన ప్రమాదకర నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న కమిషనర్, టౌన్‌ప్లానింగ్..
- ఉన్నతాధికారులకు వాటాలు..? ఉన్న అధికారుల వైభోగాలు..
- జీహెచ్ఎంసి సర్కిల్-26లో జోరుగా అక్రమ నిర్మాణాల దందా..
- జీహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి వార్తా కథనాలతో ట్విట్టర్‌లో ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..
- ప్రమాదకర అక్రమ కట్టడాల్లో.. అనుమతుల్లేని హాస్టల్‌ల నిర్వహణ..ప్రమాదం సంభవిస్తే..!!
- అక్రమ నిర్మాణ దారులతో చేతులు కలిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు,
- అక్రమార్జనే ధ్యేయంగా జీహెచ్ఎంసి అధికారుల విధులు.. ఆలీబాబా నలబై దొంగల తీరు..?



సూరారం సిద్దివినాయక నగర్‌లో ప్రమాదకర నిర్మాణాలు.. రంగుల భవనానికే స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చింది..

# మీరా అప్పుల గురించి మాట్లాడేది..?

## నిర్మలా సీతారామన్ కు కేటీఆర్ లేఖ

- పదేళ్ల పాలన తర్వాత కూడా తెలంగాణ మిగులు రాష్ట్రమేనని కేటీఆర్ వెల్లడి
- అప్పులు చేసినా ప్రజల కష్టాలు తీర్చామని వివరణ
- ప్రతి బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం

-4లో



# హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు

సూర్యాపేట పెన్ పవర్:: పెద్దగట్టు జాతర మొదలైన క్రమంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. విజయవాడ-హైదరాబాద్ హైవేపై ఆంక్షలు విధించడంతో ప్రయాణికులు గమనించాలని పోలీసులు సూచించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను నార్కెట్‌పల్లి, నల్గొండ, కోదాడ మీదుగా మళ్లించారు.

-4లో



# బల్దియాలో.. బడా చోరులు..?



సెట్‌బ్యాకులకు తిలోదకాలు, అదనపు అంతస్తుల అక్రమ నిర్మాణం..



సిద్దివినాయక నగర్‌లో అదనపు అంతస్తుల అక్రమ నిర్మాణం..




స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చి.. ఐదుల లక్షల ముడుపుల అక్రమ భవనం..



అక్రమ హాస్టల్‌ల నిర్వహణకి కుడివైపు శరవేగంగా పనులు.. ఎడమవైపు రంగుల భవనంలో బాయ్స్ హాస్టల్..



సిద్దివినాయక నగర్‌లో మరో రెండు అక్రమ నిర్మాణాలు..




























- మొదటి పేజి తరువాయి

అక్రమ నిర్మాణాలకు పార్కు స్థలాల కబ్జాలకు జీహెచ్ఎంసి అధికారులే ప్రధాన సూత్రదారులుగా వెలుగొందుతున్న వైనం.. అక్రమ సంపాదన కోసం ఎంతకైనా బరితెగించి విధులు నిర్వర్తిస్తున్నారు.. అక్రమ కట్టడాలు, పార్కు కబ్జాలపై పత్రికల్లో వార్తలు వచ్చినా, విధులు తాకట్టు పెటి అమ్ముడు పోతున్నారు.. ఎల్ఎల్‌బి చదివి చట్టంపై అవగాహన ఉన్న డిప్యూటీ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినా, అవగాహనా రాహిత్యంతో తనకు సంబంధం లేదని, టౌన్‌ప్లానింగ్ అధికారులను ప్రశ్నించమని కమిషనర్ చెప్పడం విశేషం.. పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తా కథనాలకు 2021 సెప్టెంబర్ 2న గాజులరామారం సర్కిల్-26 పరిధి ఉషోదయ కాలనీలోని పార్కులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని "జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్" అధికారులు దారుణంగా కూల్చివేశారు.. అలాంటి ప్రమాదకర కట్టడాన్ని 2024లో ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ హయాంలోనే దృఢత్వం కోల్పోయిన కట్టడానికి సహకరించడంలో కమిషనర్ కీలక పాత్ర పోషించినట్లు ఆయన సమాధానం, నిర్మాణం పూర్తిచేసిన వైనంతో స్పష్టమవుతుంది.. మరోవైపు సూరారం సిద్ది వినాయక నగర్‌లో ఎలాంటి అనుమతులు లేని, అక్రమ భవనానికి స్పీకింగ్ ఆర్డర్‌లు ఇచ్చినా చర్యలు తీసుకోకుండా సహకరించారు.. ప్రస్తుతం సదరు ప్రమాదకర నిర్మాణంలో హాస్టల్ నిర్వహించడం గాజులరామారం సర్కిల్-26 మున్సిపల్ ఉప కమిషనర్, టౌన్‌ప్లానింగ్ సౌజన్యమే..

## సిద్దివినాయక నగర్ అక్రమ కట్టడాల్లోనూ అధికారుల చేతివాటం..

గాజులరామారం సర్కిల్-26 సూరారం 129 డివిజన్ పరిధి సిద్దివినాయక నగర్‌లోనూ ఓ అక్రమ నిర్మాణానికి "షోకాజు నోటీసులు-స్పీకింగ్ ఆర్డర్" జారీచేసిన ఐదంస్తుల అక్రమ కట్టడానికి.. ఓ మాజీ ప్రజాప్రతినిధి ద్వారా, సుమారు రూ.5 లక్షలకు భేరం కుదుర్చుకున్నట్లు సమాచారం.. స్పీకింగ్ ఆర్డర్ జారీచేసిన నిర్మాణం యధేచ్చగా పూర్తిచేస్తున్నారని సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులకు, సర్కిల్-26 ఉప కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళగా.. టాస్క్ ఫోర్స్ కమిటీకి పంపిండం వరకే తమ పని అంటూ కితాబిచ్చారు.. ప్రమాదకర సంబంధిత అక్రమ కట్టడంలో "గర్ల్స్ హాస్టల్" నిర్వహిస్తుండటం విశేషం.. మున్సిపల్ చట్టాలను కాలరాస్తూ ధనార్జనే ధ్యేయంగా, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడానికి కార్యాలయాలు వేదికగా మారాయని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..

## ఉషోదయ కాలనీ పార్క్ కబ్జాలో కమిషనర్ కీలక పాత్ర..?

గాజులరామారం ఉషోదయ కాలనీ పార్కు కబ్జా వ్యవహారంలో 2021 సెప్టెంబర్ 2న జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ అధికారులు కూల్చి వేసినప్పటికీ..! 2024 లో అదే అక్రమ నిర్మాణం పూర్తిచేయడంలో డిప్యూటీ కమిషనర్ హస్తం ఉన్నట్లు స్పష్టమవుతుంది.. కూల్చివేసిన సంబంధిత పార్కు కబ్జాను మళ్ళీనిర్మాణం చేపడుతున్నారని "పెన్ పవర్" దినపత్రికలో వార్తాకథనాలతో డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఓ పిట్ట కథను వినిపించారు.. సంబంధిత కబ్జాదారులు కొన్నేళ్ళుగా ఉంటున్నారని, "జీవో నెం.59 కింద రిజిస్ట్రేషన్ చేశారని కమిషనర్ వత్తాసు పలకడం వెనుక భారీగా ముడుపులు ముట్టాయని తెలుస్తోంది.. అయితే గతంలో టాస్క్ ఫోర్స్ అధికారుల చర్యలను గుర్తుచేయగా, వాళ్ళకు అవగాహన లేకుండా కూల్చి వేశారని చెప్పడం విశేషం.. సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలను అడిగితే నేటికి సమాధానం లేదు.. మరోవైపు టౌన్‌ప్లానింగ్ అధికారులను అడగమని డిప్యూటీ కమిషనర్‌గా ఉండి, బాధ్యతా రహితంగా సమాధానం చెప్పడం గమనార్హం..


## హాస్టల్‌ల నిర్వాహణకు.. శరవేగంగా అక్రమ కట్టడాలు..

అనుమతులు 2 అంతస్తులు..! నిర్మాణాలు 5 అంతస్తులు..! గాజులరామారం సర్కిల్-26 పరిధి సూరారం సిద్ది వినాయక నగర్‌లో ఒకేసారి ప్రారంభించిన నాలుగు అక్రమ కట్టడాలు అధికారుల వసూళ్ళ దందాకి నిదర్శనం.. అనుమతులు జారీచేసిన అధికారులు సెట్‌బ్యాకులు, అదనపు అంతస్తులకు ముందుగానే భేరం కుదుర్చుకుని లక్షల్లో లంచాలు పుచ్చుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. సంబంధిత అక్రమ కట్టడాలు సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నది ప్రత్యక్షంగా చూడవచ్చు.. సిద్దివినాయక నగర్‌లో, అదనపు అంస్తులు, నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు మొత్తం "హాస్టల్ నిర్వహణకై శరవేగంగా నిర్మిస్తున్నారు.. ప్రమాదకర కట్టడాలతో పరిసర ప్రజలను, హాస్టల్‌లో నివసించే వారిని రిస్కులో పెడుతున్నారు.. గాజులరామారం సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ అధికారుల వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. పత్రికల్లో వార్తా కథనాలు వచ్చినప్పటికీ..! సంబంధిత అధికారులు మామూళ్ళ మత్తులో ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు..

# రెసిడెన్షియల్ అనుమతులు...

# కమర్షియల్ కట్టడం

## తీసుకున్నది మూడంతస్తులు.. నిర్మించింది ఆరంతస్తులు..




రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్.. నిజాంపేట్ కార్పొరేషన్..


- ఎన్ఓసి లేకుండానే ముడుపులతో ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసిన విద్యుత్ శాఖ..
- రెసిడెన్షియల్ భవనాన్ని కమర్షియల్‌గా మార్చిన అక్రమ నిర్మాణ దారుడు..
- ఓయో హెూటల్స్ నిర్వాహకులతో చర్చలు..? అక్రమ కట్టడంలో మరో తప్పుకు శ్రీకారం..
- హెూటల్ నిర్వహణకు ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.. ఎలా ఇస్తారు సారూ..?
- అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారిని..ముడుపులు ముడితే బరితెగిస్తారా..?
- ఉన్నతాధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాల దందాలో టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ..

విద్యుత్ అధికారుల అక్రమ ట్రాన్స్‌ఫార్మర్..




ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండానే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆరంభం నుండి అక్రమ నిర్మాణాల బెడద ఎక్కువే.. నేతల సిఫార్సులని ఒకరు, అధికారుల అండతో మరొకరు..! కింది స్థాయి నుడి ఉన్నతాధికారుల వరకు వందలాది అక్రమ కట్టడాలని గతంలో కమిషనర్ గోపి ఐఏఎస్ విధుల్లో ఉన్నప్పుడే గుర్తించారు.. అందుకే పాలిట్రిక్స్‌తో నిజాయితీ గల అధికారిని పంపించిన నాటి పాలకులు బహిరంగంగానే అక్రమ నిర్మాణాలు కొనసాగించినవి ఇప్పటికీ కళ్ళముందు సాక్షాత్కరిస్తున్నది చూడవచ్చు.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి 2023లో అప్పటి కమిషనర్ జారీచేసిన,రెసిడెన్షియల్ అనుమతులతో, కమర్షియల్ భవనంగా నిర్మించారు.. యుతును వక్రమార్గంలో ప్రోత్సహించే విధంగా ప్రత్యేకంగా పేరుగాంచిన ఓయో హెూటల్ నిర్వహణకు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.. ఈ నేపథ్యంలో ఓయో నిర్వాహకులతో మాటా ముచ్చట కూడా పూర్తయిందని ఆరోపణలు వస్తున్నాయి.. బాచుపల్లి, నిజాంపేట్, కూకట్‌పల్లి, ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న ఈ ప్రాంతాలకు కేంద్రబిందువుగా ఉన్న ప్రగతి నగర్‌లో ఈ అక్రమ కట్టడాన్ని ఓయోకు అద్దెకు ఇస్తున్నారు.. ఇప్పటికే కొందరు బిల్డర్‌లు "పబ్ కల్చర్‌ను" పరిచయం చేయగా.. ఇప్పుడు ఓయో హెూటల్‌లతో మరెన్ని ఘాతుకాలని చవిచూడాలో..



OFFICE OF NIZAMPET MUNICIPAL CORPORATION
MEDCHAL - MALKAJGIRI DISTRICT

TS-bPASS

LETTER OF APPROVAL FOR COMMENCEMENT OF WORK

INSTANT APPROVAL.

Letter No: 273020/NZPT/0086/2023 Date:03-04-2023

Sub: Nizampet Municipal Corporation - Medchal - Malkajgiri District Individual Residential Building consisting of Stilt For Parking + 3 Upper Floor Situated at Plot No: 292, Locality: BACHUPALLY, Survey No: 155/PART, 162, 163, 164 & 165 PART, Bachupally(V), Bachupally(M), Nizampet Municipal Corporation, Medchal - Malkajgiri(Dist) to an extent of 222.96 Sq.Mtrs (266.66 Sq.Yds) Commencement of work order for building permission granted - Reg

Ref:
1. Telangana Municipalities Act 2019 (Act No. 11 of 2019).
2. G.O.Ms.No. 168 MA&UD., Dt.07-04-2012.
3. G.O.Ms.No. 7MA&UD., Dt.05-01-2016
4. G.O.Ms.No. 62 MA&UD., Dt.21-03-2020.
5. Application No: 273020/NZPT/0086/2023 dated: 31-03-2023 of NADENDLA SURESH BABU
6. TS-bPASS Instant Approval, Building Permit Order No. 273020/NZPT/0086/2023 dt.31-03-2023
7. Remarks of the Post verification team 03-04-2023

****

The TS-bPASS Instant Approval vide Building Permit Order No. 273020/NZPT/0086/2023 dated. 31-03-2023 for construction of Individual Residential Building consisting of Stilt For Parking + 3 Upper Floor, has-been verified through Post Verification Team vide reference 7th cited, in terms of Rules & Regulations in force and found satisfactory.

Hence the Building permission accorded through Instant approval issued vide Application No. 273020/NZPT/0086/2023 is here with confirmed and accordingly the applicant shall commence the construction of work as per Building Permit Order and conditions laid down.

The details of Instant Approval are as follows:

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name of the Owner | Sri.NADENDLA SURESH BABU |
| 2 | S/o | NADENDLA KOTESWARA RAO |
| 3 | Address for correspondence | BLOCK B, FLAT NO.1006, BHAVYAS TULASIVANAM, NAVODAYA COLONY, KUKATPALLY, HYDERABAD |
| B | PLOT DETAILS | |
| 1 | Extent of the Plot | 222.96 Sq.Mtrs (266.66 Sq.Yds) |
| 2 | Road Affected Area | 0Sq. Yards |
| 3 | Net Plot Area | 266.66Sq. Yards |
| 4 | Plot No | 292 |
| 5 | Survey No | 155/PART, 162, 163, 164 & 165 PART |
| 6 | Street / Road | N/A |
| 7 | Locality | BACHUPALLY |
| 8 | Village | Bachupally |
| 9 | Mandal | Bachupally |
| 10 | District | Medchal - Malkajgiri |
| C | DETAILS OF APPROVAL | |
| 1 | No of Floors | Stilt For Parking + 3 Upper Floor |
| 2 | Total Built-up Area | 488.01Sq. Yards |
| 3 | Parking area | 162.67Sq. Yards |
| D | SETBACKS | |
| 1 | Front Setback (Mts) | 2.0 |
| 2 | Rear Setback (Mts) | 1.5 |
| 3 | Side 1 Setback (Mts) | 1.5 |
| 4 | Side 2 Setback (Mts) | 1.5 |
| E | MORTGAGE | |
| 1 | Mortgage Area | 48.801 Sq. Yards |
| 2 | Mortgage floor | Floor2 |
| 3 | Mortgage No | 6220/2023 |

రెసిడెన్షియల్ అనుమతులు పొందిన పర్మిషన్ కాపీ..





సంబంధిత అక్రమ నిర్మాణం.. నిర్మాణ దశలో ఉన్నప్పటి.. ఫైల్‌ఫోటో..

రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని, కమర్షియల్ నిర్మాణం చేపట్టిన తప్పుడు నిర్మాణానికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ఇచ్చేప్రసక్తేలేదు.. బిల్డింగ్ నిర్మాణం అనుమతులు తీసుకునేటప్పుడు 48 గజాలు మార్టిగేజ్ చేశారు.. అయితే నిబంధనకు విరుద్ధంగా అనుమతులు లేకుండా రెండు అంతస్తుల అక్రమ నిర్మాణంతో పాటు..! కమర్షియల్‌గా మార్చినందుకు నిర్మాణానికి "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఎన్ఓసి) వచ్చే అవకాశం లేదు.. కానీ విద్యుత్ అధికారులు అత్యుత్సాహంతో వ్యవహరించారు.. తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019 సెక్షన్ 178(4) ప్రకారం విద్యుత్, నీటి సరఫరా కనెక్షన్‌ను నిర్దేశించిన విధంగా అవసరమైన అనుమతి పొందిన భవనాలకు మాత్రమే ఇవ్వాలి..! విద్యుత్ సప్లై, విద్యుత్ మీటర్‌లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు మంజూరు చేయరాదు. కానీ ఇప్పటికే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వడం విశేషం.. మరోవైపు సదరు అక్రమ నిర్మాణ దారుడు హెూటల్ నిర్వహణకై ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.. ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు విద్యుత్ అధికారులకి ఏమేరకు ముడుపులు ముట్టాయో కానీ..! రెసిడెన్షియల్ అనుమతులతో, కమర్షియల్ కట్టడానికి మాత్రం రూ.10 లక్షలు సంబంధిత అధికారులకు ముట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి..

### అనుమతులు ఇంటికోసం.. నిర్మాణం వ్యాపారం కోసం..

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సర్వే నెంబర్ 162, 163, 164, 165/p, ప్లాట్ నెంబర్ 292, ప్రగతి నగర్‌లో, గ్రౌండ్‌లో పార్కింగ్ ప్లస్ 3 అంతస్తుల రెసిడెన్షియల్ భవన నిర్మాణానికి అనుమతులు తీసుకొని..! నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ప్లస్ 5 అంతస్తులు పైన పెంట్ హౌస్ మొత్తం ఆరు మతస్తుల కమర్షియల్ నిర్మాణంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. ప్రభుత్వం టిజి-బిపాస్ చట్టాన్ని అమలు చేసినప్పటికీ, పట్టణ ప్రణాళిక అధికారుల వైఫల్యంతో నిర్వీర్యం అవుతుంది..టిజి-బిపాస్ చట్ట ప్రకారం పార్కింగ్ ప్లస్ 3 అంతస్తుల నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌స్టాంట్ అనుమతులు (273020/NZPT/0086/2023) పొందిన నిర్మాణ దారులు.. నిర్మాణం మాత్రం ఆరంతస్తుల కమర్షియల్ నిర్మాణం చేపట్టడం అధికారులకి తెలియకుండా సాధ్యమేనా..?




Akula Satish,
Quthbullapur Assembly
#9912345194

6-2-2025

To,
The Divisional Engineer (DE)
TGSPDCL, Pragati Nagar,
Nizampet corporation.

2025 ఫిబ్రవరి 6న ఆకుల సతీష్ ఫిర్యాదు..



2025 ఫిబ్రవరి 12న ఆకుల సతీష్ మరో ఫిర్యాదు..

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,
పెన్ పవర్, ఫిబ్రవరి 16:

మున్సిపల్ కార్పోరేషన్‌లు, మున్సిపాలిటీలో విధులు వెలగబెడుతున్న పట్టణ ప్రణాళిక అధికారులు, బరితెగించి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారు.. లంచాలకి అలవాటు ఉద్యోగ బాధ్యతలను తాకట్టు పెడుతున్నారు.. వీళ్ళకి తోడు విద్యుత్ శాఖ అధికారులు మోపయ్యారు.. కనీస నిబంధనలపై అవగాహన రాహిత్యంతో, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండానే విద్యుత్ అధికారులు ప్రైవేటు ట్రాన్స్‌ఫార్మర్‌లు మంజూరు చేస్తూ లక్షల్లో దండుకుంటున్నారని విమర్శలు.. జీహెచ్ఎంసి సర్కిల్-25 పరిధి సూరారం కాలనీలోనూ ఇదే విద్యుత్ అధికారులు తప్పుడు నిర్మాణానికి అక్రమ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు.. రెండుచోట్ల ఒకే డీఈ పరిధిలోనివే..!కళ్ళులేని కబోదిలా వ్యవహరిస్తున్న "కమీషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ తెలంగాణ"(సిడిఎంఏ).. జీహెచ్ఎంసి కమిషనర్ కూడా ఇదే దారిలో నిర్లక్ష్యం.. అక్రమ కట్టడాలతో కోట్ల రూపాయలు చేతులు మారుతున్న వైనం..

## మీరా అప్పుల గురించి మాట్లాడేది?: నిర్మలా సీతారామన్ కు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన తర్వాత కూడా తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రమేనని స్పష్టం చేశారు. మేం చేసిన అప్పులతో తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చాం... తెలంగాణ దశ దిశను మార్చాం... తెలంగాణకు తరగని ఆస్తులు సృష్టించాం అని వెల్లడించారు.
దేశ చరిత్రలోనే అత్యధికంగా అప్పులు చేసిన మీరా మాపై అభాండాలు మోపేది? మీ అప్పులన్నీ కార్పొరేట్ శక్తుల రుణాల మాఫీ కోసమే అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్నారు... బీజేపీని తెలంగాణ ప్రజలు క్షమించరు అని స్పష్టం చేశారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం పదేళ్లలో తీసుకువచ్చిన రూ.125 లక్షల కోట్ల అప్పుతో ఏం చేశారో చెప్పాలని కేటీఆర్ నిలదీశారు. 14 మంది ప్రధానులు 65 ఏళ్లలో రూ.56 లక్షల కోట్లతో అప్పులు చేస్తే... పదేళ్లలోనే బీజేపీ ప్రభుత్వం రూ.125 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఆరోపించారు. అప్పులపై మాట్లాడే హక్కు బీజేపీ ప్రభుత్వానికి లేదని తన లేఖలో పేర్కొన్నారు.

## హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు

- మొదటి పేజి తరువాయి

విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ, నల్గొండ, నార్కెట్‌పల్లి మీదుగా మళ్లించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు రెండు రోజుల పాటు వర్తించనున్నాయి. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి 65పై శనివారం అర్ధరాత్రి నుంచి వాహనాలను దారి మళ్లించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కట్ పల్లి వద్ద దారి మళ్లించి నల్గొండ వైపుగా మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ మీదుగా తరలిస్తారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలు, కోదాడ వద్ద మళ్లించి హుజూర్‌నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్ పల్లి మీదుగా పంపిస్తారు.
హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలను టేకుమట్ల వద్ద జాతీయ రహదారి 365 మీదుగా మళ్లించనున్నారు. –కోదాడ వెళ్లే వాహనాలను కోదాడ, మునగాల, గుంపుల మీదుగా ఎస్సారెస్పీ కెనాల్ నుంచి బీబీగూడెం నుంచి సూర్యాపేటకు రానున్నాయి. సూర్యాపేట నుంచి కోదాడ వెళ్లే వాహనాలు కుడకుడ, ఐలాపురం, ఖమ్మం జాతీయ రహదారి మీదుగా రాఘవపురం స్టేజి నుంచి నామవరం గ్రామం మీదుగా జాతీయ రహదారి 65పై గుంజలూరు స్టేజి వరకు మళ్లించి కోదాడ, విజయవాడ వైపునకు పంపనున్నారు.తెలంగాణలో రెండో అతి పెద్ద జాతరగా పెద్దగట్టు జాతర పేరుగాంచింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఈ జాతర ప్రారంభం కానుంది. ఐదు రోజులపాటు జరిగే పెద్దగట్టు జాతర సమ్మక్క, సారలమ్మ జాతర తర్వాత అతి పెద్దది. సూర్యాపేట పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై చివ్వెంల మండలం దురాజ్‌పల్లి వద్ద రోడ్డు పక్కనే పెద్దగట్టు గుట్టపై లింగమంతులస్వామి కొలువై ఉన్నారు. ఈ జాతర దాదాపు 250 ఏండ్ల నుంచి జరుగుతున్నట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

# ఇలా చేస్తే హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ రిజెక్ట్ కావు.. ఈ 5 జాగ్రత్తలు పాటించండి..




**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రస్తుత బిజీ లైఫ్ లో ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఆహారపు అలవాట్లు, సెల్ ఫోన్– సోషల్ మీడియా అడిక్షన్, నిద్రలేకపోవడం.. ఇలా చెప్పుకుంటూ పోతే టెక్నాలజీతో పాటు మారుతున్న లైఫ్ స్టైల్ లో సగటు మనిషి హెల్త్ కు ఎవరూ గ్యారెంటీ ఇవ్వలేని పరిస్థితి. అందుకే అవగాహన ఉన్న ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ రంగంలో బాగా ప్రమోషన్ చేస్తుండటంతో ఇన్సురెన్స్ తీసుకునే ట్రెండ్ ఏటేటా పెరుగుతోంది.
అయితే హెల్త్ ఇన్సురెన్స్ తీసుకోవడం వరకు ఓకే కానీ.. చాలా మందికి క్లెయిమ్ చేసుకోవడం తెలియదు. కొన్ని సార్లు క్లెయిమ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తే రిజెక్ట్ అయ్యిందని ఏజెంట్లు చెప్పడం చూస్తుంటాం. ఇన్సురెన్స్ తీసుకునేటప్పుడు వెంటపడీ మరీ ఓపెన్ చేయించే ఏజెంట్లు.. సమస్య వచ్చినప్పుడు అంత తొందరగా స్పందించరనే అపవాదు ఉంది. అదే విధంగా కంపెనీలు కూడా ఏదో ఒక చిన్న కారణం చెప్పి రిజెక్ట్ చేయాలని చూస్తాయని ఎన్నో కంప్లయింట్లు ఉండనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో.. హెల్త్ ఇన్సురెన్స్ రిజెక్ట్ కాకూడదంటే ఏం చేయాలి.. అసలు ఎందుకు రిజెక్ట్ అవుతాయి.. రిజెక్టు కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఓ సారి చూద్దాం.

1. ముందు నుంచి జబ్బులను చెప్పకపోవడం.. మెడికల్ హిస్టరీ ఇవ్వకపోవడం:

హెల్త పాలసీ కొన్నప్పుడు కచ్చితంగా ముందు నుంచి ఏమేం జబ్బులు ఉన్నాయో మెన్షన్ చేయాల్సి ఉంటుంది. డయాబెటిస్, హైపర్ టెన్షన్ మొదలైన కండిషన్స్ గురించి ముందుగానే చెప్పకుంటే కంపెనీలకు క్లెయిమ్ రిజెక్ట్ చేసే హక్కు ఉంటుందని ప్రముఖ ఇన్సురెన్స్ అడ్వైజర్ నిఖిల్ ఝా అంటున్నారు.

**2. ముందే ఉన్న వ్యాధుల వెయిటింగ్ పీరియడ్:**

చాలా కంపెనీలు ముందు నుంచి ఉన్న వ్యాధులకు కవరేజ్ ను పాలసీ తీసుకున్న వెంటనే ఇవ్వరు. కనీసం 3 నుంచి 4 సంవత్సరాల వెయి టింగ్ పీరియడ్ కండిషన్ ఉంటుంది. వెయిటింగ్ పీరియడ్ పూర్తి కాకముందే క్లెయిమ్ చేసుకుంటే రిజెక్ట్ చేసే అవకాశం ఉటుంది. అదేవిధంగా మోకాలు ట్రీట్ మెంట్, కంటి ఆపరేషన్లు మొదలైన వాటికి 3 నుంచి 4 సంవత్సరాల వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. అంతకు ముందే అప్లై చేసుకుంటే రిజెక్ట్ అవుతుంది.


**3. రూమ్ రెంట్ లిమిట్:**

కొన్ని పాలసీలలో హాస్పిటల్ రూమ్ రెంట్ పై లిమిట్ ఉంటాయి. రూమ్ రెంట్ పాలసీ ఇచ్చే లిమిట్ ను దాటితే అది మనమే చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో రూమ్ రెంట్ లిమిట్ లేని పాలసీలను ఎంచుకోవడం బెటర్. లేదంటే అలాంటి పాలసీలకు షిఫ్ట్ అవడం బెటర్ ఐడియా.

**4. డాక్యుమెంటేషన్ కరెక్ట్ గా లేకపోవడం**

ఇన్వాయిస్, డాక్టర్ ప్రిస్క్రిప్షన్, మెడికల్ రిపోర్ట్ మొదలైన డాక్యుమెంట్లలో తప్పులు ఉండటం, ఇందులో ఏదైనా డాక్యుమెంట్ సబ్మిట్ చేయకపోవడం కూడా క్లెయిమ్ రిజెక్ట్ కావడానికి కారణం అవుతుంది.
ఇన్సురెన్స్ పాలసీలు డయాగ్నస్టిక్స్, మానిటింగ్ కు సింగిల్ గా కవరేజ్ ఇవ్వవు. కేవలం అబ్జర్వేషన్ పర్పస్ లో జాయిన్ అయితే క్లెయిమ్ రిజెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. పైన చెప్పిన జాగ్రత్తలు పాటిస్తే హెల్త్ ఇన్సురెన్స్ క్లెయిమ్ రిజెక్ట్ కాకుండా చూసుకోవచ్చు. మరో విషయం ఏమిటంటే.. పాలస అప్లై చేసే ముందే అన్ని కండిషన్లు తప్పకుండా చదవడం బెటర్.

# బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్..చికెన్ షాపులు వెలవెల..మటన్ షాపులకు క్యూగట్టిన జనం




**హైదరాబాద్ పెన్ పవర్:**బర్డ్ ఫ్లూఎఫెక్ట్..బర్డ్ ఫ్లూ దెబ్బకు చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి.సాధారణ రోజుల్లో నిత్య రద్దీగా ఉండే చికెన్ షాపులు..ఆదివారం(ఫిబ్రవరి 16) రోజు బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో ఖాళీగా కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకితుందని కారణంలో చికెన్ తినేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు.. దీంతో చికెన్ షాపులు గిరాకీ లేక వెలవెలపోతున్నాయి. మటన్, ఫిష్ షాపులకు గిరాకీ పెరిగింది. ఆదివారం (ఫిబ్రవరి 16) హైదరాబాద్ లోని ఏ చికెన్ సెంటర్ చూసినా.. కస్టమర్లు లేక ఖాళీగా కనిపిస్తోంది.. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ లో ప్రజలు చికెన్ వైపు చూడటం లేదు.. ప్రత్యామ్నాయంగా మటన్, చేపలు కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా మటన్ సెంటర్లు, చేపల మార్కెట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. బర్డ్ ఫ్లూ దెబ్బకు చికెన్ తినాలంటే భయపడుతున్న జనాలు.. మటన్ షాపులకు క్యూగట్టారు. దీంతో మటన్ ధర అమాంతం పెరిగింది.
సిటీలో సాధారణ రోజుల్లో కిలో మటన్ రూ.800లుగా ఉంటుంది. బర్డ్ ఫ్లూ కారణంగా ప్రజలు మటన్ వైపు మళ్లడంతో మాంసం అమ్మకందారులు క్యాష్ చేసుకుంటు న్నారు. కిలో మటన్ ధర రూ.1000లకుపైగా తీసుకుంటున్నారు. ఇక చికెన్ ధరలు తగ్గించినా కొనేవాళ్లు కరువయ్యారు. సాధారణ రోజుల్లో కిలో చికెన్ ధర రూ. 240 నుంచి 280లకు ఉండేది. అయితే బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ గిరాకీ తగ్గి చికెన్ షాపు ఓనర్లు ధరలు తగ్గించారు. ప్రస్తుతం కిలో చికెన్ ధర 170 రూపాయలనుంచి 220 వరకు అమ్ముతున్నారు. అయినా జనం చికెన్ కొనడానికి ఆసక్తి చూపడం లేదు. చికెన్ అమ్మకాలు తగ్గిపోవ డంతో కనీసం మెయింటనెన్స్ లు కూడా కష్టమవుతుందంటున్న చికెన్ సెంటర్ల నిర్వాహకులు.

# భారత్ ఎన్నికల్లో అమెరికా నిధులు.. మస్క్ షాకింగ్ నిర్ణయాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన భారతదేశంలో జరిగిన ఎన్నికల్లో అగ్రరాజ్యం అమెరికా నిధుల పాత్ర ఇప్పుడు సంచలనంగా మారింది. డోజ్ సారథి ఎలాన్ మస్క్ చేసిన ఓ ప్రకటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భారత్ లో జరిగే ఎన్నికల్లో ఓటరు సంఖ్యను పెంచేందుకు అందించే సాయాన్ని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అవును... అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికాలో కొత్త ప్రభుత్వం బడ్జెట్ కోతలకు తెరలేపిన సంగతి తెలిసిందే. దీనికోసం ప్రత్యేకంగా మస్క్ నేతృత్వంలో డోజ్ ను ఏర్పాటుచేశారు. ఈ సమయంలో భారతదేశం సహా పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేసింది. అయితే.. ఆ నిధులు భారత్ లో ఎన్నికలకు సంబంధం ఉండటం తీవ్ర చరనీయాంశంగా మారింది.

ఇందులో భాగంగా... భారత్ లో జరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లను రద్దు చేసినట్లు డోజ్ పేర్కొంది. డిపార్ట్ మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది. దీంతో.. భారత్ లో రాజకీయ దుమారం రేగే అవకాశం ఉందా అనే చర్చ తెరపైకి వచ్చిందని అంటున్నారు.

ఇటీవల డొనాల్డ్ ట్రంప్ – నరేంద్ర మోదీ భేటీ అయిన సంగతి తెలిసిందే. వారు కలిసిన కొద్ది రోజులకే "భారతదేశానికి ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యానికి కేటాయించిన 21 మిలియన్ డాలర్ల ప్రత్యేక సాయాన్ని రద్దు చేస్తున్నాం" అని డోజ్ ప్రకటించడం మరింత కీలకంగా మారిందని అంటున్నారు.

ఈ నేపథ్యంలో బీజేపీ స్పందించింది. ఇందులో భాగంగా.. బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ... ఓటర్ల సంఖ్య పెంచేందుకు 21 మిలియన్ డాలర్లా..? ఇది భారత్ లోని ఎన్నికల ప్రక్రియలో ప్రత్యక్ష భాగం కాదు.. దీని నుంచి ఎవరు లాభపడుతున్నారు? కచ్చితంగా అధికార పార్టీ మాత్రం కాదు అని ఎక్స్ లో రాసుకురావడం గమనార్హం.

మరోపక్క.. బంగ్లాదేశ్ లో రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచేందుకు అందిస్తున్నట్లు చెబుతున్న 29 మిలియన్ డాలర్ల నిధులను కూడా కోత విధించింది డోజ్. ఇదే సమయంలో... కంబోడియా, సెర్బియా, మోల్డోవా, నేపాల్, లైబీరియా, బాలి, దక్షిణాఫ్రికా మొదలైన దేశాలకు అందించే నిధులకు కోత విధించింది.

ఏది ఏమైనా... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన భారతదేశంలో జరిగిన ఎన్నికల్లో విదేశీ జోక్యం బయట పడటం ఇప్పుడు వైరల్ గా మారిందని అంటున్నారు. పైగా దీంతో అధికార పార్టీకి ఏమీ సంబంధం లేదని బీజేపీ నేత చెప్పడంతో.. ఈ వ్యవహారంపై మోడీ సర్కార్ విచారణ జరిపించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.

# వైఎస్ షర్మిల మెతక వైఖరితో మొత్తానికి జీరో లెవెల్ కు తెచ్చేస్తున్నారా?




**హైదరాబాద్ పెన్ పవర్:**సహజంగా అధికారపార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. ప్రతిపక్షపార్టీలను ఎవరూ పట్టించుకోరు. అధికారంలో లేని వారిని విమర్శించి కూడా ప్రయోజనం లేదు. ఎందుకంటే వారు పవర్ లో లేరు కాబట్టి విమర్శలు చేసినా వారు చేసేది శూన్యమే. కానీ విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వం పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉండటం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. ఇలా అయితే ఉన్ననాలుగు ఓట్లు కూడా వచ్చే అవకాశం లేదని సొంత పార్టీ నేతలే అంటున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్, గిడుగు రుద్రరాజు వంటి వారు నాటి అధికార పార్టీనే లక్ష్యంగా చేసుకుని పోరాడిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలే గుర్తు చేస్తున్నారు.

**వైసీపీని లక్ష్యంగా చేసుకుని...**

కానీ వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ అయిన నాటి నుంచి తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. జగన్ పై ఎన్ని విమర్శలు చేసినా ఇప్పుడు ప్రయోజనం లేదు. ఎందుకంటే జగన్ అధికారంలో లేరు. ఆయనను విమర్శించినా జనం పెద్దగా పట్టించుకోరు. ఆయన చేతుల్లో ఏమీ లేదు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా ఓటమి పాలయి తన ఇంటికే పరిమితయ్యారు. అలాంటి జగన్ పై రోజూ విమర్శలు చేయడం వల్ల ఏం ప్రయోజనం చెల్లీ అంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఎన్నికల సమయంలో విమర్శలు చేసినా అర్థముంది. కానీ ఇప్పుడు జగన్ పై చేసే విమర్శలకు, ఆరోపణలకు విలువలేదన్న విషయం షర్మిలమ్మకు తెలియదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ప్రజలు కూడా...**

కానీ అవకాశమొచ్చినప్పుడల్లా జగన్ ను వైఎస్ షర్మిల విమర్శించడాన్ని ప్రజలు కూడా పార్టీ పరంగా చూడటం లేదు. ఇది వ్యక్తిగత ద్వేషంతోనే విమర్శలు చేస్తున్నారన్నది బలంగా ముద్రపడిపోయింది. జగన్ గత ఎన్నికలలో ఓటమి పాలయింది తన వల్లనే అనుకునే భ్రమలో షర్మిల ఉందని, దాని నుంచి బయటకు వస్తేనే కొంత పార్టీతో పాటు ఆమెకు కూడా ప్రయోజనం అని నెట్టింట ప్రశ్నిస్తున్నారు. చచ్చిన పామును ఇంకా ఎంతకొట్టినా ప్రయోజనం ఏముంటుందని వారు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ కు ఏపీలో ఒక్క శాతం ఓటు కూడా పెరగలేదు. ఎందరు పీసీసీ చీఫ్ లుగా మారినా కాంగ్రెస్ ను జనం ఆదరించలేదు. ఒక్క సీటును కూడా కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో గెలుచుకోలేకపోయింది.

**జగన్ కు లాభమేనంటూ...**

పైగా వైఎస్ షర్మిల మిగిలిన పీసీసీ చీఫ్ లకు భిన్నంగా అధికార పార్టీ పట్ల మెతక వైఖరి తగదని సూచిస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోగా, ప్రతపక్ష పార్టీపై చిందులు తొక్కినందున కాంగ్రెస్ తో పాటు కూటమి పార్టీలకు కూడా నష్టమేనని, అది జగన్ కు లాభిస్తుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతు న్నాయి. కానీ షర్మిల మాత్రం తన తీరును మార్చుకోవడం లేదు. మీడియా సమావేశం పెట్టినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అది జగన్ కు వ్యతిరేకంగానే ఉండటంతో పరోక్షంగా వైసీపీకి షర్మిల మేలు చేస్తున్నారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మెతక వైఖరిని ప్రదర్శించినంత మాత్రాన ఓట్లు పెరుగుతాయా? చెప్పు చెల్లీ అని కాంగ్రెస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మరి షర్మిలమ్మ దీనికి సమాధానం ఏంచెబుతారో చూడాలి.

# తిరుమలలో నేడు భక్తుల రద్దీ ఎలా ఉందంటే?




**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువ గా ఉంది. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు చేరుకున్నారు. సాధారణంగా శని, ఆదివారాలు తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కంపార్ట్ మెంట్లలో భక్తులు నిండిపోయి ఉన్నారు. తిరుమలలోని మాడ వీధులు కూడా భక్తులతో కిటకిటలాడిపోతున్నాయి. తిరుమల వీధులన్నీ గోవింద నామ స్మరణతో మారుమోగిపోతున్నాయి. తిరుమలలో వసతి గృహాలు కూడా దొరకడం దుర్లభంగా మారింది. గంటల తరబడి వసతి గృహాల కోసం వెయిట్ చేయాల్సి వస్తుందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ నెలలో భక్తుల రద్దీ... తిరుమలలో ఈ నెలలో భక్తులు రద్దీ పెద్దగా ఉండదని అధికారులు అంచనా వేశారు. మార్చి నెల చివరి వారం నుంచి భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. పరీక్షలు ముగియడంతో పాటు ఫలితాల కోసం ముందుగానే మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. ఇక సమ్మర్ హాలిడేస్ కూడా ఉండటంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ముందుగా ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు తిరుమలకు వచ్చి శ్రీవారి దర్శనం చేసుకుంటున్నారు. లడ్డూ కౌంటర్ల వద్ద, అన్నప్రసాదం కేంద్రాల వద్ద అధిక సంఖ్యలో నేడు భక్తులు ఉన్నారు. %ూశ్రీంశీ =ము౦స -ాం ాష్ట్రుతీఎఱశ్రీు% : వైఎస్ షర్మిల మెతక వైఖరితో మొత్తానికి జీరో లెవెల్ కు తెచ్చేస్తున్నారా? పదహారు కంపార్ట్ మెంట్లలో... ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని పదహారు కంపార్ట్ మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం ఏడు గంటలకు ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం 14 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు నాలుగు గంటలకుపైగానే సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు శ్రీవారి దర్శనం మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని అధికారుల తెలిపారు. నిన్న తిరుమల శ్రీవారిని 78,873 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 30,065 మంది భక్తులు తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.85 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

# గాంధారీ ఖిల్లాను దర్శించుకున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్ పెన్ పవర్:**మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్టలోని గాంధారి ఖిల్లా మైస్సమ్మ జాతరకు హాజరయ్యారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు వివేక్. గాంధారి మైస్సమ్మ జాతర కమిటీ, నాయక్ పోడ్ గిరిజన సంఘం  ఎమ్మెల్యే ను సత్కారించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే వివేక్.. గాంధారి ఖిల్లా జాతరలో పాల్గొని పూజలు చేయడం సంతోషంగా ఉంది. గత జాతరలో కన్నా ఈ సారి ఏర్పాట్లు ఎక్కువగా చేశాం.  సర్కార్ రూ. 44లక్షల జాతరకు కేటాయించింది. ఎస్టీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కోసం సీఎం దృష్టికి తీసుకెళ్తా . అటవీ ప్రాంతం కావడంతో గాంధారి ఖిల్లా అభివృద్ధికి పర్మిషన్ రావడం ఆలస్యం అవుతుంది. నాయక్ పోడ్ కులస్థుల భవన్ కోసం ల్యాండ్ , రూ. 20లక్షల ఫండ్స్ కేటాయిస్తా. మందమర్రి మున్సిపాలిటీ ఎన్నికలకు కృషి చేస్తా.  రూ. 100కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సాగుతున్నాయి . రూ. 40కోట్లతో క్యాతన పల్లి మున్సిపాలిటీలో డ్రింకింగ్ వాటర్ సప్లై కోసం పనులు జరుగుతున్నాయి.  రానున్న రోజుల్లో గాంధారిఖిల్లాను అన్ని విధాలా  అభివృద్ధి చేస్తా అని అన్నారు వివేక్. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్యేలు అందరం కృషి చేస్తున్నాం.

## రాహుల్ ది బ్రాహ్మణ కులం.. హిందూ మతం.. బీజేపీకి జగ్గారెడ్డి జవాబు



**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన దేశవ్యాప్త కుల గణన హామీ మంటలు రేపుతూనే ఉంది. గత ఏడాది ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ కు అధికారం దక్కకపోయినా.. తెలంగాణలో ఉన్న ఆ పార్టీ ప్రభుత్వం కుల గణన చేపట్టింది. అయితే, దీనిపై వస్తున్న విమర్శలు, ఆరోపణలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల కిందట దీటుగా బదులిచ్చారు. ప్రధాని మోదీ అసలు బీసీనే కాదని.. ఆయన గుజరాత్ సీఎం అయ్యాక తన కులాన్ని బీసీల్లో చేర్చారని వ్యాఖ్యానించారు. దీనిపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం..? ఏ మతం? అని నిలదీశారు. రాహుల్ గాంధీ ఫ్యామిలీ ట్రీని ప్రశ్నించారు.బీజేపీ విమర్శలకు తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి సమాధానాలు ఇచ్చారు. రాహుల్ కుటుంబం గురించి పూర్తి వివరణ ఇచ్చారు. రాహుల్ బ్రాహ్మణ కులానికి చెందినవారని.. వారిది హిందూ మతం అని స్పష్టం చేశారు. హిందూ ధర్మం ప్రకారం భర్త మతమే భార్యకూ వస్తుందని.. కాబట్టి రాజీవ్ గాంధీ హిందూ మతమే సోనియాకూ వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలు చేసే విమర్శల్లో కొన్నయినా వాస్తవాలు ఉండాలని హితవు పలికారు. నెహ్రూ కుటుంబం కులమతాలకు అతీతంగా పనిచేసిందని జగ్గారెడ్డి తెలిపారు.జగ్గారెడ్డి వివరణలో వాస్తవం ఉంది. జవహర్ లాల్ నెహ్రూ తండ్రి మోతీలాల్ నెహ్రూ. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. వందేళ్ల కిందటే ప్రముఖ న్యాయవాది. వీరిది కశ్మీరీ పండిట్ల ఫ్యామిలీ. అక్కడినుంచి ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ (నేటి ప్రయాగ్ రాజ్)కు వలస వచ్చారు. కశ్మీరీ పండిట్లు అంటే బ్రాహ్మణులు.ఇక జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె మాజీ ప్రధాని ఇందిరాగాంధీ. ఈమె పార్శీ అయిన ఫిరోజ్ గాంధీని వివాహం చేసుకున్నారు. ఇందిర పెద్ద కుమారుడైన రాజీవ్ గాంధీ ఇటలీకి చెందిన సోనియాను వివాహం చేసుకున్నారు. వీరి కుమారుడు రాహుల్ గాంధీ అవివాహితుడు. కుమార్తె ప్రియాంక గాంధీ క్రైస్తవ మతానికి చెందిన రాబర్ట్ వాద్రాను వివాహం చేసుకున్నారు.నెహ్రూ కుటుంబం దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా.. వారికి కులం, మతం పట్టింపు అనేది లేదనిపిస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే ఆ వివరాలు చెబుతూ జగ్గారెడ్డి వివరణ ఇచ్చారు.

## మోకాళ్ల నొప్పులు పోయేలా చేసే 'తలయేరు గుండు'! - ఎక్కడో తెలుసా? -

**హైదరాబాద్ పెన్ పవర్:**పురాణ ప్రసిద్ధి చెందిన అత్యంత ప్రాచీన మహాక్షేత్రం తిరుమల. చారిత్రకంగా కూడా చాలా ప్రాధాన్యం కలిగిన దివ్యధామం. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలవారి భక్తిశ్రద్ధలకు అది ప్రముఖ కేంద్రం. ఎందరో చక్రవర్తులు, భక్తయోగులు కొలుచుకున్న సంస్కృతీ సౌధం. వైఖానస ఆగమరీతులతో అర్చనా విధానాలు, పూజలు జరుగుతున్న సంప్రదాయ పరంపర ఈ శేషాచలానికి ఉంది. ఇక్కడ శ్రీవేంకటేశ్వరుడు సర్వదేవతాత్మకుడైన నారాయణ పరబ్రహ్మమని రుషుల ప్రతిపాదన. ఈ విష్ణువిరాణ్మూర్తి సాక్షాత్ వైకుంఠవాసుడే!కొలిచిన వారికి కొంగుబంగారంగా, కోరిన కోరికలు తీర్చే శ్రీనివాసుడు ఏడుకొండలపై కొలువై భక్తకోటిని అనుగ్రహిస్తున్నాడు. అందుకే కలియుగ వైకుంఠంగా పేరొందిన తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రపంచ నలుమూలల నుంచి నిత్యం భక్తులు తరలివస్తుంటారు. కాలినడకన, రోడ్డు మార్గం ద్వారా వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. మరి కాలినడక మార్గంలో అలిపిరి శ్రీవారి పాదాల మండపం నుంచి తిరుమలకు వెళ్లే రూట్‌లో ఓ రాతి గుండు కనిపిస్తుంది. అదేదో ఓ రాయి అనుకుంటే మీరు పొరబడినట్లే. దానికో ఓ చరిత్ర ఉంది. అదెంటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.ఈ గుండు పేరు తలయేరు. అలిపిరి శ్రీవారి పాదాల మండపం నుంచి తిరుమలకు వెళ్లే కాలినడక మార్గంలో కనిపిస్తుంది. భక్తుల తనిఖీ కేంద్రానికి సమీపంలోని ఉన్న ఈ గుండుకు ప్రత్యేక చరిత్ర ఉంది. కాళ్ల నొప్పులు ఉన్న భక్తులు దీనికి మోకాళ్లు ఆనిస్తే నొప్పిపోతుందని విశ్వసిస్తారు.

## చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వస్తుందా..డాక్టర్లు ఏమంటున్నారు...?



**హైదరాబాద్ పెన్ పవర్:**కోళ్లకు అదేదో రోగం వస్తుందట.. చికెన్ తింటే అది మనకు కూడా వస్తదట! అస్సలు తినొద్దు"...ఇలాంటి చర్చలు ప్రతి ఊరిలో జరుగుతూనే ఉన్నాయి. దాంతో చికెన్ ధరలు ఒక్కసారిగా తగ్గిపోయాయి.డాక్టర్లు మాత్రం బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తత అవసరమే. కానీ.. అది పెద్ద మహమ్మారి ఏం కాదు. కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు.

**బర్డ్ ఫ్లూ అంటే ఏంటి?**

బర్డ్ ఫ్లూ.. ఏవియన్ ఇన్ఫ్లుయెంజా వైరస్ (%ఎ5చీ%1) వల్ల పక్షుల్లో వ్యాపిస్తుంది. ఇది ముందుగా బాతుల్లాంటి నీటి పక్షుల్లో పుట్టినట్టు నిపుణులు చెప్తున్నారు. అది మనుషులతో సహా ఏ జంతువుకైనా వ్యాపిస్తుంది. పక్షుల రెక్కలు, రెట్టలు, శరీర ద్రవాల ద్వారా ఇతర పక్షులకు వ్యాపిస్తుంది. పెంపుడు జంతువుల విషయానికి వస్తే.. ఈ వ్యాధి సోకితే.. బతకడం చాలా కష్టం.

**జాగ్రత్తలు తీసుకోవాలి**

ప్రస్తుతం మనదగ్గర బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా లేకపోయినప్పటికీ జాగ్రత్తగా ఉండడం మేలని డాక్టర్లు సూచిస్తున్నారు. కోళ్లను పెంచే రైతులు, వాటి లాజిస్టిక్స్ సిబ్బందికి ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉండడం వల్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లక్షణాలు కనిపిస్తే.. వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ప్రత్యేకంగా బర్డ్ ఫ్లూకి ఎలాంటి వ్యాక్సిన్ లేదు. కానీ.. సాధారణ ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకుంటే కొంతవరకు అడ్డుకోవచ్చు.

**బాగా ఉడికించి తినాలి**

బర్డ్ ఫ్లూ రాకుండా ఉండాలంటే చికెన్‌ని ఇంట్లోనే శుభ్రంగా క్లీన్ చేసుకుని, బాగా ఉడికించి తినాలి. చికెన్‌ని ఎక్కువ టెంపరేచర్స్ లో ఉడికించడం వల్ల వైరస్ సోకే ప్రమాదం తగ్గుతుంది. బయట రెస్టారెంట్లలో వండింది తినకపోవడం చాలా బెటర్. ఎందుకంటే.. వాళ్లు ఎలా వండుతున్నారో మనకు తెలియదు. పర్సనల్ హైజీన్ కూడా ముఖ్యమే. చేతితో ముక్కు, నోరు తాకేముందు కచ్చితంగా క్లీన్ చేసుకోవాలి. ఇదేకాదు.. ఏ వైరస్ వచ్చినా చిన్నపిల్లలు, పెద్దవాళ్లు కాస్త ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. వైరస్ ఎక్స్‌పోజర్ తక్కువగా ఉండడం వల్ల కొందరు పిల్లలు దీన్ని తట్టుకోలేకపోవచ్చు. ఇక పెద్దవాళ్లలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం, రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడం వల్ల ఎక్కువ లక్షణాలు కనిపిస్తాయి. కానీ.. మిడిల్ ఏజ్‌వాళ్లు హెల్దీగా ఉండడం, అప్పటికే చాలా రకాల వైరస్‌లకు ఎక్స్‌పోజ్ అవ్వడం వల్ల కాస్త ఇమ్యూనిటీ ఎక్కువగా ఉంటుంది. దాంతో తొందరగా కోలుకుంటారు.

## భారీ స్కాం.. హైటెక్ సిటీలో ఆఫీస్ కూడా ఎత్తేశారు.. ఒక్క హైదరాబాద్‌లోనే రూ.850 కోట్లకు దెబ్బేశారు..!




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో మరో భారీ స్కాం వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో జరిగిన భారీ మోసం బయటపడింది. చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫాల్కన్ సంస్థ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్క హైదరాబాద్‌లోనే ఫాల్కన్ సంస్థ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు తెలిసింది. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ డైరెక్టర్ కావ్య నల్లూరితో పాటు సంస్థ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెలును పోలీసులు చీటింగ్ కేసులో అరెస్ట్ చేశారు.దేశవ్యాప్తంగా 6,979 మంది బాధితుల నుంచి 17 వేల కోట్లు వసూలు చేసిన ఈ ఘరానా మోసం గురించి తెలిసి పోలీసులే కంగుతిన్నారు. బ్రిటానియా, గోద్రెజ్, అమెజాన్ వంటి సంస్థలో పెట్టుబడుల పేరుతో మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫాల్కన్‌కు అనుబంధంగా 14 సంస్థలు ఏర్పాటు చేసి ఈ వసూళ్లకు పాల్పడ్డారు.ఇదిలా ఉండగా.. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ (FID) సంస్థకు చెందిన ముగ్గురు కీలక వ్యక్తులు తట్టాబుట్టా సర్దేసుకుని ఇప్పటికే దుబాయ్‌కు పారిపోయారు. FID చైర్మన్ అమర్‌దీప్ కుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(COO) ఆర్యన్ సింగ్, సందీప్ దుబాయ్‌కు పారిపోయారు. ఈ ముగ్గురిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

మొత్తం ఈ సంస్థకు చెందిన 20 మందిపై సైబర్ క్రైం పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సంస్థకు చెందిన ఆరుగురు ఉద్యోగులు ఇండియాలోనే ఉన్నారని భావిస్తున్న పోలీసులు వీరి కోసం వెతుకులాట సాగిస్తున్నారు. ఈ ఎఫ్ఐడీ సంస్థకు చెందిన బిజినెస్ హెడ్ పవన్‌ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

FID కంపెనీకి ఇద్దరు డైరెక్టర్లుగా ఉన్నారు. ఒకరు అమర్ దీప్ కుమార్, మరొకరు వి.కావ్య. మిగిలిన వాళ్లంతా కంపెనీలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కావడం గమనార్హం. పోలీసులు ఏ1గా అమర్ దీప్ కుమార్ పేరును, ఏ2గా కావ్య పేరును చేర్చారు. ఇన్వెస్టర్ల నుంచి ఒక మొబైల్ యాప్ ద్వారా ఈ ఎఫ్ఐడీ సంస్థ డబ్బులను కలెక్ట్ చేసింది.కనిష్టంగా 15 రోజులు.. గరిష్టంగా ఆరు నెలల కాల పరిమితి వరకూ పెట్టుబడులు పెట్టొచ్చని ఇన్వెస్టర్లను ఈ సంస్థ నమ్మించింది. కొన్ని నెలల పాటు ఇన్వెస్టర్లకు లాభాలను చూపించింది. ఒక పెద్ద మొత్తం కాగానే కుచ్చుటోపీ పెట్టింది. ఈ కంపెనీ ఆఫీస్ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో ఉంది. జనవరి 10 నుంచి ఈ కంపెనీ ఇన్వెస్టర్లకు డబ్బులు ఎగ్గొట్టింది.

# శామీర్‌పేట్, మేడ్చల్ వైపు ఉంటున్న పబ్లిక్‌కు మంచి రోజులొచ్చాయ్..




**హైదరాబాద్ పెన్ పవర్:** శామీర్‌పేట్, మేడ్చల్ వైపు ఉంటున్న పబ్లిక్‌కు మంచి రోజులొచ్చాయ్. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో కారిడార్లలో సర్వే పనులు మొదలయ్యాయి. ఫిబ్రవరి నెలాఖరు లోపు ట్రాఫిక్ సర్వే, భూ సామర్థ్య పరీక్షలు పూర్తి కానున్నాయని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. జేబీఎస్ నుంచి మేడ్చల్ (24 కి.మీ), జేబీఎస్ నుంచి శామీర్ పేట్ (21 కి.మీ) మెట్రో కారిడార్ లకు డీపీఆర్‌ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. డీపీఆర్‌ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని.. అవి... ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్) అని ఆయన వివరించారు.ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్‌లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలను పరిశీలిస్తామని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఇక భూసామర్థ్య పరీక్షల్లో భాగంగా.. ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి, రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు, భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెట్రో స్తంభాలు, స్టేషన్లు, ఇతర నిర్మాణాలను ఎంత బలంగా డిజైన్ చేయాలో నిర్ణయిస్తామని మెట్రో ఎండీ వివరించారు. సామాన్యంగా ప్రతి అర కిలోమీటరుకు ఒక బోర్ హోల్ చొప్పున భూసామర్థ్య పరీక్షల నమూనాలు తీసుకోవడం జరుగుతోందని, ఒక్కొక్క బోర్ హోల్‌ను ఏభై నుంచి వంద అడుగుల లోతు వరకు డ్రిల్లింగ్ చేసి, ఏ స్థాయిలో భూమి గట్టితనం గానీ లేదా రాతి పొరలు తగులుతాయో పరిశీలిస్తామని మెట్రో ఎండీ చెప్పారు. ఇప్పటికే హెచ్ఎండీఏ, జాతీయ రహదారుల సంస్థ కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం వల్ల, ఇప్పుడు మెట్రో సంస్థ జేబీఎస్-మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జేబీఎస్-శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల భూసామర్థ్య పరీక్షలు చేస్తుందని ఆయన తెలిపారు. వీటిలో మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయని.. ఈ నెలాఖరులోగా మొత్తం అన్ని ప్రాంతాల్లో ఈ పరీక్షలు పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఈ అధ్యయనాలు అన్నీ పూర్తి చేసి మార్చి నెలాఖరుకు శంషాబాద్ విమానాశ్రయం ఫ్యూచర్ సిటీ మార్గంతో సహా ఈ మూడు మెట్రో మార్గాల డీపీఆర్‌లను పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం సమర్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత డీపీఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

# ఫైర్ బ్రాండ్ కి జగన్ మార్క్ షాక్ !



**హైదరాబాద్ పెన్ పవర్:**వైసీపీలో ఫైర్ బ్రాండ్ నేతలకు తక్కువేమీ లేదు. వారి సంఖ్య అలా ఎక్కువైపోవడం వల్లనే వైసీపీ 2024 ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని అంటున్నారు. వీరిని మంత్రులుగా కూడా చేశారు. దాంతో వారు మీడియా ముందుకు వచ్చి చేసిన ప్రకటనలు పార్టీకి ప్రభుత్వానికి వీసమెత్తు లాభం తేలేకపోగా తీరని నష్టాన్ని కలిగించాయని ఆ తరువాత లెక్క తేలింది.

ఇదిలా ఉంటే నెల్లూరు జిల్లా యువ నేత మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వైసీపీ అధికారంలో ఉన్నపుడు ఒక రేంజిలో హవా చలాయించిన సంగతి తెలిసిందే. ఆయన మూడేళ్ళ పాటు కీలకమైన జలవనరుల శాఖకు మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో ఆయన నెల్లూరు జిల్లా రాజకీయాల్లో కూడా చక్రం తిప్పడంతో బలమైన సామాజిక వర్గం నానా ఇబ్బందులు పడింది. వాటి మీద వైసీపీ అధినాయకత్వానికి ఎన్ని ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోకపోగా అనిల్ కే మద్దతుగా నిలిచింది. ఆఖరుకు వైసీపీకి అంగబలం అర్ధబలం సమకూర్చి పెట్టిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి వారు పార్టీని వీడడం వెనక కూడా వర్గ పోరు ఉందని అంటున్నారు.ఇలా వైసీపీకి కంచుకోట అయిన నెల్లూరు జిల్లాలో పార్టీ దారుణ పరాజయం వెనక అనిల్ పాత్ర కూడా ఉందని పార్టీ నేతలు అధినాయకత్వం దృష్టికి తీసుకుని వచ్చారని అంటున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు వైసీపీ ఓటమి తరువాత అనిల్ అయిపూ అజా లేకుండా పోయింది. ఆయన నెల్లూరులో ఉంటున్నారా లేక ఎక్కడ ఉంటున్నారో కూడా తెలియని పరిస్థితి అని అంటారు.ఆయన మౌనాన్ని ఆశ్రయించడంతో వైసీపీ కూడా తనదైన శైలిలో నిర్ణయాలను తీసుకుంది అని అంటున్నారు. ఈ క్రమంలో నెల్లూరు అర్బన్ జిల్లా అధ్యక్ష బాధ్యతలను టీచర్ ఎమ్మెల్సీగా ఉన్న చంద్రశేఖర్ రెడ్డికి అధినాయకత్వం అప్పగించింది. దాంతో ఆయన ఇపుడు యాక్టిగా మారి పార్టీని ఒక గాడిన పెడుతున్నారు.మరో వైపు చూస్తే నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డితోనూ అనిల్ కుమార్ కి పడదని ప్రచారంలో ఉంది. ఇలా కీలక నేతలతో ఆయనకు ఉన్న విభేదాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కూడా ఆయను కాస్తా సైడ్ పెట్టిందని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే అనిల్ కుమార్ యాదవ్ తన పట్టుని జిల్లాలో చూపించుకోవడానికి అన్నట్లుగా ఆనాడు వైసీపీ అధినాయకత్వం తో ఉన్న సాన్నిహిత్యాన్ని ఆసగారా చేసుకుని చేసిన కార్యక్రమాల వల్లనే పార్టీ ఈ రోజు ఈ దుస్థితికి వచ్చిందని పార్టీ వర్గాలు అంటున్నాయట.మొత్తానికి చూస్తే అనిల్ కుమార్ కూడా ఎందుకో పార్టీ తీరు పట్ల అసంతృప్తితో దూరం జరిగారా అన్న చర్చ కూడా ఉంది. ఏదైతేనేమి ఆయన సైలెంట్ అయ్యారు. వైసీపీ అధినాయకత్వం కూడా ఆయనను సైడ్ చేసింది అని అంటున్నారు.నెల్లూరు జిల్లా విషయంలో వైసీపీ ఫోకస్ పెట్టి అసలు వాస్తవాలు తెలుసుకోవడం మంచి పరిణామమే అని అంటున్నారు. వైసీపీకి పూర్వ వైభవం దక్కాలీ అంటే పార్టీకి భారంగా మారిన వారిని పక్కన పెట్టాల్సిందే అని అధినాయకత్వం డిసైడ్ అయింది అని అంటున్నారు.ఈ క్రమంలో అనిల్ కుమార్ యాదవ్ తిరిగి పార్టీలో యాక్టివ్ అవుతారా ఒకవేళ ఆయన చురుకైన పాత్ర పోసించడానికి సిద్ధపడితే ఆయనకు ఏ రకమైన పదవులు ఇస్తారు అన్నది కూడా చర్చగా ఉంది. ఇవన్నీ పక్కన పెడితే వైసీపీ అధినాయకత్వంలో ఈ రకమైన మార్పు రావడం పార్టీకి మంచి పరిణామమే అని అంటున్నారు.

## వంశీ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు - ఒక కేసులో బయటకు వచ్చినా మరొకటి రెడీ!

**హైదరాబాద్ పెన్ పవర్:**వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు గన్నవరం నియోజకవర్గంలో అరాచకం సృష్టించిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. పెండింగ్ కేసులపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. విచారణకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న కేసులను ఒక్కొకటిగా బయటకు తీస్తున్నారు. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న వంశీని పెండింగ్‌లో ఉన్న కేసులలో పీటీ వారెంట్లు వేసి కస్టడీకి తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

అక్రమాలను ఒక్కొకటిగా వెలికితీసే ప్రయత్నం: హనుమాన్ జంక్షన్ పోలీసు స్టేషన్‌లో గత ఏడాది నవంబరులో నమోదైన కేసులో వంశీ ఏ2గా ఉన్నారు. ప్రాథమిక సహకారం సంఘం మాజీ అధ్యక్షుడిగా పనిచేసిన శ్రీనివాసరావు తన సొంత స్థలంలో నడుపుకుంటున్న ఎరువుల దుకాణాన్ని వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న సమయంలో పోరంబోకు స్థలంగా చూపించి వంశీ కూల్చివేయించారు. ఈ కేసులో వంశీని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. అదే విధంగా గత ఏడాది ఎన్నికల సమయంలో తేలప్రోలులో ప్రస్తుత గన్నవరం ఎమ్మెల్యే, యార్లగడ్డ వెంకట్రావుపై వంశీ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై ఉంగుటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. దీనికి సంబంధించి గతంలో మాజీ ఎమ్మెల్యేకు 41ఏ నోటీసు ఇచ్చారు. నోటీసు అందుకున్నా ఇంత వరకు విచారణకు హాజరుకాలేదు. ఈ కేసు విషయంలో పీటీ వారెంటు వేయనున్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీకి ఈనెల 20 వరకు సుప్రీంకోర్టులో ఉపశమనం లభించింది. ఆ తర్వాత సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్‌ను రద్దు చేస్తే ఇందులోనూ విచారణ కోసం సీఐడీ పోలీసులు కస్టడీకి తీసుకునే అవకాశం ఉంది.

హత్యాయత్నం కేసులోనూ నిందితునిగా: స్థిరాస్తి వ్యాపారం చేసే రంగబాబు గతంలో వంశీ అనుచరుడిగా ఉండేవారు. తర్వాత టీడీపీలో చేరారు. యార్లగడ్డ వెంకటరావు టీడీపీలో చేరిన సమయంలో ఆయన కూడా చేరారు. అప్పటి నుంచి కక్ష పెంచుకున్న వంశీ తన అనుచరులతో దాడి చేయించి తీవ్రంగా కొట్టారు. వైఎస్సార్సీపీ హయాంలో ఈ ఘటనపై అప్పటి గన్నవరం పోలీసులు తేలికపాటి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పునర్విచారణలో అసలు విషయం వెలుగు చూసింది. హత్యాయత్నం కింద 307 సెక్షన్ చేర్చారు. దీని వెనుక వల్లభనేని వంశీ పాత్ర ఉన్నట్లు పోలీసులకు ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేను నిందితుడిగా చేర్చనున్నట్లు సమాచారం. ఇందులోనూ వంశీని కస్టడీకి తీసుకోనున్నట్లు తెలిసింది.

# ఉక్కు పరిశ్రమల క్రికెట్ టోర్నీ విజేతగా వైజాగ్ స్టీల్ ప్లాంట్...

# అభినందనలు తెలిపిన సీబీఐ మాజీ జేడీ

- దేశంలోని ఉక్కు పరిశ్రమల మధ్య క్రికెట్ టోర్నీ
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఛాంపియన్ గా నిలవడం పట్ల లక్ష్మీనారాయణ స్పందన
- ఇదే స్ఫూర్తిని స్టీల్ ప్లాంట్ పునర్వైభవం కోసం ఉపయోగించాలని సూచన

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలోని ఉక్కు పరిశ్రమలకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ విజేతగా నిలిచింది. ఇంటర్ స్టీల్ ప్లాంట్స్ క్రికెట్ టోర్నీ ఫైనల్ విశాఖ స్టీల్ ప్లాంట్ జట్టు 5 వికెట్ల తేడాతో సేలం స్టీల్ ప్లాంట్ టీమ్ ను ఓడించింది. బొకారోలో జరిగిన ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సేలం స్టీల్ ప్లాంట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 128 పరుగులు చేసింది. అనంతరం, 129 పరుగుల లక్ష్యాన్ని వైజాగ్ స్టీల్ ప్లాంట్ జట్టు కేవలం 5 వికెట్లు కోల్పోయి 16 ఓవర్లలోనే ఛేదించింది.

దీనిపై సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. టీ20 ఇంటర్ స్టీల్ ప్లాంట్స్ ఛాంపియన్ షిప్ లో విజేతగా నిలిచిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ క్రికెట్ జట్టుకు అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. “ఈ ఘనవిజయం వారి అంకితభావానికి, సమష్టి కృషికి, గెలుపు స్ఫూర్తికి నిదర్శనం. ఇదే పట్టుదల, దృఢసంకల్పంతో... క్రికెట్ టీమ్ అందించిన ఉత్తేజాన్ని వైజాగ్ స్టీల్ ప్లాంట్ సీఎండీ, ఎగ్జిక్యూటివ్ అధికారులు, కార్మికులు పరిశ్రమ పునర్వైభవం కోసం ఉపయోగించాలి. అందివచ్చిన అవకాశాన్ని సంఘటిత శక్తితో, అకుంఠిత దీక్షతో, వ్యూహాత్మక ప్రణాళికతో సద్వినియోగం చేసుకుంటే విజయవంతమైన ఫలితాలు సాధించవచ్చు. ఈ సందర్భంగా యావత్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను” అంటూ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.



# అధికారులు ఏసీ రూమ్‌లు వదిలి ఫీల్డ్‌లోకి వెళ్లాలి..

# ‘కర్మయోగి’ పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్




**హైదరాబాద్ పెన్ పవర్:**అధికారులు ఏసీ రూమ్‌లు వదిలి ఫీల్డ్‌లోకి వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫీల్డ్ లో అనుభవం వస్తుందని, పైస్థాయికి ఎదిగినప్పుడు అది ఉపయోగపడుతుందని, కానీ ఈ మధ్య కాలంలో ప్రజల్లోకి వెళ్లాలలనే ధోరణి తగ్గిపోతోందని అన్నారు. సుదీర్ఘ కాలం సివిల్ సర్వెంట్ గా పని చేసిన గోపాలకృష్ణం నాయుడు రాసిన ‘కర్మయోగి’ పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్నారు సీఎం. ఫస్ట్ పీఎం జవహార్ లాల్ నెహ్రూ నుంచి ప్రజెంట్ పీఎం నరేంద్ర మోదీ వరకు పనిచేసిన ఐఏఎస్ అధికారి గోపాల కృష్ణం నాయుడు అని కొనియాడారు. కొత్తగా సర్వీసుల్లో చేరే వారు ఇలాంటి సీనియర్ల నుంచి నేర్చుకోవాలని సూచించారు. ఒకప్పుడు ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన అధికారులు ఉన్నారని, వారు ఏం చేసిన ప్రజల బాగు కోసమే చేసేవారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. డా.శంకరన్, శేషన్, డా. మన్మోహన్ సింగ్ లాంటి వారు ఎంతో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్.ఆర్.శంకరన్ ఎప్పుడూ పేద ప్రజల కోసమే ఆలోచించేవారని, వారి జీవితాల్లో వెలుగు తీసుకువచ్చేందుకు పనిచేసి సక్సెస్ అయ్యారని చెప్పారు. అదే విధంగా శేషన్ ఎలక్షన్ కమిషన్ లో సంస్కరణలు తెచ్చి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఇక మన్మోహన్ సింగ్ బ్యూరో క్రాట్ నుంచి నాయకునిగా సక్సెస్ అయ్యారని అన్నారు. పీవీ నరసింహారావు తో పనిచేసి.. క్లోజ్డ్ ఎకానమి నుంచి ఓపెన్ ఎకానమి చేయడంలో కీలక పాత్ర పోషించి సక్సెస్ అయ్యారని కొనియాడారు. బ్యూరోక్రాట్ గా, నాయకుడిగా, ప్రధానిగా సక్సెస్ అయ్యారని అన్నారు. ఇలాంటి ఎందరో అధికారులను ఆదర్శంగా తీసుకుని, వారి అనుభవాలను నేటి సివిల్ అధికారులు నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తన రాజకీయ అనుభవాలను పంచుకున్నారు సీఎం రేవంత్. స్థానికి సంస్థల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ గా, మండలి సభ్యుడిగా.. ఎమ్మెల్యేగా, ఎంపీగా, ప్రస్తుతం సీఎం గా ఎంతో మంది అధికారులను చూస్తూ వస్తున్నానని..అప్పట్లో అధికారులు ప్రజా జీవితంలోనే గడిపేవారని అన్నారు. నాయకులు ఏదైనా చేద్దాం అనుకున్నపుడు అందులో ఉండే మంచి చెడులు గురించి చెప్పేవాళ్లని, నాయకులు మంచి నిర్ణయాలు తీసుకునేలా అవగాహన కల్పించేవారని అన్నారు.

ప్రజలను సంతోష పెట్టేందుకు నాయకులు హామీలు ఇస్తుంటారని, కానీ దాంట్లో ఉన్న లోటు పాట్లు చెప్పి మంచి డైరెక్షన్ లో నడపాల్సిన బాధ్యత అధికారులకు ఉంటుందని అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పుడు అలా చెప్పే వారు లేరని, ఇలాంటి సీనియర్ల నుంచి నేర్చుకుని పరిపాలనలో మార్పులు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఇప్పుడు తప్పు చేయొద్దు అని చెప్పే వారికంటే ఒకతప్పుకు బదులు మూడు చేద్దాం సార్ అని చెప్పేవాళ్లే ఎక్కువ అని చమత్కరించారు. ఇప్పుడున అధికారుల శైలి పట్ల అంత సంతృప్తిగా లేమని, కొత్త అధికారుల తీరు మారాలని సూచించారు. త్వరలో సీనియర్ అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్స్ పెట్టాలని సీఎస్ కు ఆదేశించారు సీఎం.